# మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం - 29 - సెప్టెంబర్ - 2024 : పేజీలు 8


## పకడ్బందీగా పెన్షన్ల పంపిణీ చేపట్టాలి



✦ త్వరితగతిన పూర్తి చేసి అనంతను ప్రథమ స్థానంలో నిలపాలి

✦ జూమ్ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, సెప్టెంబర్ 28 మనంన్యూస్ ప్రతినిధి :** అక్టోబర్ 1న జిల్లాలో జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పం పిణీ, స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలపై డిఆర్డిఏ పిడి, డిపిఓ, ఆర్డీఓలు, ఎల్డిఎం, ఏపీఎంలు,

మిగతా 2లో

## వచ్చే ఏడాది మార్చిలోగా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

మన ఇల్లు మన- గౌరవం"లో అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం సెప్టెంబర్ 28 మనం న్యూస్ ప్రతినిధి :** వచ్చే ఏడాది మార్చిలోగా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆదేశించారు. శనివారంనగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన నగరపాలక సంస్థ అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద

మిగతా 2లో

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తాం

ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ సేవల మొత్తాలను రు.25లక్షలకు పెంచడానికి పరిశీలిస్తున్నాం ✦ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



రాబోయే మూడు నెలలల్లో ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ సేవల మొత్తాలను రు. 25 లక్షలకు పెంపు చేయుడానికి తమ ప్రభుత్వం పరిశీలనలు చేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.అలాగే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.శనివారం ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని తుంపర్తిలో మన ఇల్లు- మన గౌరవం అనే కార్యక్రమం పై జరిగిన లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దేశవ్యాప్తంగా సంవత్సరానికి 22 లక్షల మందికి గృహాలు మంజూరు చేయుడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు.

**ధర్మవరం. సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** ఇందుకు సుమారు 98 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో 32 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నిధులు కాగా మిగిలినవి 40 శాతం రాష్ట్రం నిధులు ఖర్చు పెట్టాలన్నారు., ఒకొక్క లబిదారుడికి సుమారు రు.1,80,000 ఇంటి నిర్మాణం కొరకు అంద జేయడం జరిగిందన్నారు. నిధులు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఓ వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి జరగాల్సి ఉందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు, సమస్యలు అధిగమించి పేదల జీవితాలలో వెలుగు నింపడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వమని ఎందుకంటే సం క్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వమన్న ప్రశాంసలు అందుకోవడం జరుగు తోందన్నారు. తమ కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వివరాలు తెలియజేసే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి,ప్రతి ఇంటికి స్టిక్కర్లు అంటించే కార్యక్రమం చేస్తోందన్నారు. మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అందులో భాగంగా మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతున్నామన్నారు.పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాం టీన్లను తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. ధర్మవరం పట్టణంలో అన్న క్యాంటీన్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను రద్దు చేసి ప్రజల

మిగతా 2లో





## వైసీపీ నాయకుల అనుచిత వ్యాఖ్యలపై మండిపడ్డ టిడిపి శ్రేణులు



**గుంతకల్లు సెప్టంబర్ 28 మనంన్యూస్ :** గుంతకల్లులో వైసిపి మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి కూతురు నైరుతి రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై టిడిపి శ్రేణులు మండిపడ్డారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది బి.ఎస్ కృష్ణారెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్ మాట్లాడారు. పట్టణంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర ఆలయంలో జగన్

మిగతా 2లో

## అసత్య ప్రచారాలతో తిరుమల పవిత్రతను మంటగలుపుతున్నారు

జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ



అసత్య ప్రచారాలతో తిరుమల పవిత్రతను, పేరు ప్రతిష్టలను మంట గలుపుతున్నారని జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ ధ్వజమేత్తారు.శనివారం వైసిపి అధినేత మాజీ సీఎం వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వై.యస్.ఆర్.సి.పి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని రైల్వే ఫీడర్ రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎంతో పవిత్రమైన తిరుమల..తిరుపతి లడ్డు ప్రసాదం పై అసత్య ప్రచారాలు చేసిన పాపానికి పరిహారంగా ఆమె ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

మిగతా 2లో

**అనంతపురం సెప్టెంబర్ 28 మనంన్యూస్ ప్రతినిధి :** ఈ సందర్భంగా బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ఎన్డియే కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రజలను మభ్యపెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష హెూదాలో ఉన్నపుడు గతంలో వై.యస్ జగన్ మోహన్ రెడ్డి తిరుమల వచ్చినపుడు లేని డిక్లరేషన్, ఇప్పుడు ఎందుకు గుర్తువచ్చిందని



## సకాలంలో అసైన్ ల్యాండ్స్ ఫ్రీ హెూల్డ్ పరిశీలన ప్రక్రియను పూర్తి చేస్తాం

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి శనివారం ఫ్రీహెూల్డ్ చేయబడిన రిజిస్టర్ చేయబడిన భూములపై సమగ్ర వివరణాత్మక విచారణ, రెవెన్యూ (భూములు) శాఖ 22-ఎ నుండి ఫ్రీహెూల్డ్/తొలగించబడిన భూముల రీ-వెరిఫికేషన్ ప్రక్రియ, తదితర అంశాలపై జిల్లాకలెక్టర్లు,జాయింట్ కలెక్టర్ లతో ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి. జయలక్ష్మి

మిగతా 2లో



## వచ్చే ఏడాది మార్చిలోగా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

ఎంపికైన లబ్ధిదారులకు మార్చ్ -2025 లోపు ఇండ్ల నిర్మాణం పూర్తిచేయాలన్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. మున్సిపాలిటీ పరిధిలో స్థలం ఉండి,గృహాలు మంజూరైన ప్రతి ఒక్కరు వెంటనే గృహాలు నిర్మించుకోవాలన్నారు.హౌసింగ్ శాఖ నుండి ఇటుకలు, సిమెంటు, ఐరన్ మొదలైన మెటీరియల్స్ లబ్ధిదారులకు అందగలవన్నారు. గృహ నిర్మాణంలో హౌసింగ్ సిబ్బంది అందరూ లబ్ధిదారులకు సహకరించాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వం టిట్కో ఇళ్లను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. పనిచేయని ఏజెన్సీలకు వెంటనే నోటీస్ ఇచ్చి రికవరీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో గృహనిర్మాణపు మొత్తాలను జమ చేయాలన్నారు. అవసరమైన వారికి బ్యాంకు రుణాలు కూడా ఇప్పించాలని మెప్మా వారికి తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈలు, డిఇలు, స్పెషల్ ఆఫీసర్లు,హౌసింగ్ సిబ్బంది, పురపాలక శాఖ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుల అనుచిత వ్యాఖ్యలపై మండిపడ్డ టిడిపి శ్రేణులు

ఆదేశాల మేరకు పూజలు చేయకుండా వైసిపి మున్సిపల్ వైస్ చైర్మన్ , మాజీ ఎమ్మెల్యే వై .వెంకటరామిరెడ్డి కూతురు నైరుతిరెడ్డి అనుచిత వ్యాఖ్యలను చేయడంపై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. టీడీపి శ్రేణులుకల్తీ నాయకులని చెప్పడం, పచ్చ కామర్లు అనడం పద్ధతి కాదన్నారు.లడ్డూలో జంతువుల అవశేషాలను కలిపినట్లు ల్యాబ్ తెలిస్తే కల్తీ గురించి టీడీపి పై మాట్లాడటం బాధాకరంవంద రోజుల్లో చంద్రబాబు అభివృద్ధి చేసి చూపించాడన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అమ్మకు వందనం పథకాలను అమలు చేస్తారన్నారు. మరోసారి టిడిపి ప్రభుత్వం పై, నాయకులపై, కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేయరాదంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తలారి మస్తానప్ప, సప్లయర్ హనుమంతు,ఆమ్లెట్ మస్తాన్ ,అంజి, ఫజులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో అసైన్ ల్యాండ్స్ ఫ్రీ హోల్డ్ పరిశీలన ప్రక్రియను పూర్తి చేస్తాం

వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు.స్థానిక కలెక్టరేట్లోని కోర్టు హాల్ నందు ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవోలు పుట్టపర్తి భాగ్యరేఖ, ధర్మవరం వెంకట శివసాయిరెడ్డి,సంబంధితఅధికారులుతదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో కొన్ని వేల ఎకరాల భూమికి సంబంధించి అక్టోబర్ 5వ తేదీలోపు అసైన్ ల్యాండ్స్ ఫ్రీ హోల్డ్ పరిశీలన ప్రక్రియను పూర్తిచేసి సంబంధించిన రిపోర్టులను అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఫ్రీ హోల్డ్ అయి ల్యాండ్ రిజిస్ట్రేషన్స్ జరిగిన కొన్ని ఎకరాల భూమికి సంబంధించి పునఃపరిశీలన ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసి ఒకటో తేదీలోపు రిపోర్ట్ లను అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పునఃపరిశీలన ప్రక్రియను సకాలంలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

## అసత్య ప్రచారాలతో తిరుమల పవిత్రతను మంటగలుపుతున్నారు..

ఆమె ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నేర్చవేర్చలేక, ప్రజలు ఎక్కడప్రశ్నిస్తారోఅనివారినిమభ్యపెడుతున్నారన్నారు.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల ప్రతిష్టను అసత్య ప్రచారాలతో మంటగలుపుతున్నారని ఆమె ఎద్దేవాచేశారు.ఈపాపప్రక్షాళన పూజలతో ఆ భగవంతుడు ప్రజలను క్షేమంగా చూడాలనికోరుకున్నామన్నారు..నగరపాలకసంస్థమేయరు, డిప్యూటి మేయర్లు, కార్పొరేటర్లు, వై.యస్.ఆర్.సి.పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తాం

ఆస్తులకుభద్రతకల్పించడంజరిగిందన్నారు.పింఛన్మొత్తాలు ఒకేసారి రూ. 1000 పెంచి రూ.4 వేలు ఇస్తున్నామని తెలిపారు. మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర అన్నారు. గ్రామ సచివాలయాల ఉద్యోగుల ద్వారా నిష్పక్ష పతంగా పింఛన్లు పంపిణీ జరుగుతోందన్నారు. ఈ కాలనీకి త్వరలో చౌక దుకాణము ఏర్పాటుచేయడంజరుగుతుందన్నారు.కాలనీ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడానికి సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అంతకుమునుపు జి. కళావతి భర్త జి.మోహన్ వారి గృహాలను మంత్రి సత్యకుమార్ప్రారంభించారు.కార్యక్రమంలోఎంపీపీ ఆదినారాయణ, రామాంజనేయులురాజారెడ్డిచిట్టిబాబు,హౌసింగ్ పీడీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పెన్షన్ల పంపిణీ చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి...

ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో జిల్లా కలెక్టర్ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 1వ తేదీన ఉదయం 6 గంటలకు జిల్లాలో పెన్షన్ల పంపిణీ మొదలు పెట్టాలన్నారు. పెన్షన్ మొత్తానికి సంబంధించి బ్యాంకుల్లో నగదును అందుబాటులో పెట్టుకోవాలన్నారు. సంబంధిత అధికారులు ముందుగానే పెన్షన్ మొత్తాన్ని డ్రా చేసుకొని పంపిణీకి సంసిద్ధంగా ఉండాలన్నారు. ప్రత్యేక దృష్టి సారించి వేగం తగ్గించకుండా సకాలంలో పెన్షన్ల పంపిణీ పూర్తీ చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పెన్షన్ల పంపిణీ చేపడుతోందని, గ్రామ, మండల స్థాయిలో అధికారులు పెన్షన్ల పంపిణీ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. జిల్లాలో పెన్షన్ల పంపిణీ త్వరితగతిన పూర్తి చేసి రాష్ట్రంలో జిల్లాను నంబర్ వన్ స్థానంలో నిలపాలన్నారు. **విస్తృతంగా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు :** జిల్లాలో విస్తృతంగా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారుల ప్రమేయం 100 శాతం ఉండాలన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యతగా ఈకార్యక్రమంచేపట్టడంజరిగిందని, క్షేత్రస్థాయిలో శానిటేషన్వర్కర్లు, పంచాయతీ సెక్రటరీల జాబితా తయారు చేసుకోవాలన్నారు. వారికి జాకెట్, క్యాప్ అందించాలని, అన్నిచోట్ల కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని మండలాలలో 10 ప్రాంతాలను, మున్సిపాలి టీలలో 20 ప్రాంతాలను క్లీన్లినెస్ టార్గెట్ యూనిట్స్ని గుర్తించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ చెత్త తొలగింపు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలోశానిటేషన్కార్యక్రమాలు చేపట్టేందుకు అవసరమైన పరికరాలను అందుబాటులో ఉన్న నిధులతో కొనుగోలు చేయాలన్నారు. ఈవేస్ట్ పాలసీ ప్రకారం ఈవేస్ట్ ఎప్పటికప్పుడు తొలగింపు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రైల్వే పరిధిలోస్వయంసహాయకసంఘాల వారు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం చేయాలన్నారు. మండల, మున్సిపాలిటీ, పి. హెచ్. సి స్థాయిలో శానిటేషన్ వర్కర్లకు హెల్త్ క్యాంపులను నిర్వహించాలన్నారు. జిల్లాను రాష్ట్ర స్థాయిలో ముందంజలో నిలిపేలా అధికారులు పని చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్డిఏ పిడి ఓబులమ్మ, ఆర్డీఓలు, ఎంపీడీవోలు, ఎల్డిఎం, ఏపీఎంలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర క్షేత్రస్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 30న అమరాపురం మండలసర్వసభ్యుల సమావేశం

– ఎంపిడిఒ భాస్కర్



**అమరాపురం, సెప్టెంబర్ 28, మనంన్యూస్:** ఇదే నెల 30న సోమవారం మండల సర్వసభ్యుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ భాస్కర్ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనంనందు ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన ఉదయం 11గంటలకు జరిగే సర్వసభ్యుల సమావేశానికి మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించిన పక్కా ప్రణాళికలతో కూడిన నివేదికలతో తప్పక హాజరు కావాలన్నారు. అదేవిదంగా జడ్పీటీసీ, వైస్ ఎంపిపిలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, కో అప్షన్ సభ్యులు, తదితరులు సమావేశానికి హాజరు కావాల్సిందిగా ఎంపిడిఒ కోరారు.

## లేపాక్షి మండల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నరేంద్ర



**లేపాక్షి సెప్టెంబర్ 28 మనంన్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి మండల ఎస్ఐగా నరేంద్ర శనివారం పదవీ భాద్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ప్రముఖ రాజకీయ ప్రముఖులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనంతలో విజిబుల్ పోలీసింగ్, వాహనాల తనిఖీలు చేపట్టిన పోలీసులు

**అనంతపురం సెప్టెంబర్28 మనంన్యూస్ప్రతినిధి :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది శనివారం నగరంలోని పలు కూడళ్లలో వాహనాల తనిఖీలు చేపట్టారు. అలాగే అక్రమ మద్యం, ఇసుక, గంజాయి,పేకాట,తదితరఅసాంఘికకార్యకలాపాలపై దాడులు నిర్వహిం చారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.హెల్మెట్, సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘన దారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా చర్యలు చేపట్టి జరిమానాలు విధించారు.బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. సమస్యాత్మక, ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లోని పోలీస్ పికెట్ల సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఆకస్మిక తనిఖీలు చేశారు.మాదక ద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలగురించిప్రజలకుఅవగాహనకల్పించారు.జిల్లాఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకుజిల్లావ్యాప్తంగాపోలీసుఅధికారులుఅవగాహన కార్యక్రమాలు చేపట్టారు.





లేపాక్షి సెప్టెంబర్ 28 మనం న్యూస్:ప్రపంచంలో ప్రముఖ పర్యాటక కేంద్రమైన లేపాక్షి శ్రీ దుర్గా వీరభద్రస్వామి వారి దేవాలయంలో ఎన్నో సంవత్సరాలుగా ఆలయ విశిష్టతను అందరికీ తెలియజేసే దేవాలయ గైడ్ విరుపన్న రాష్ట్ర పర్యాటక ఉత్తమ అవార్డు అందుకున్న శుభ సందర్భంగా లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం శ్రీ రమానందన్ మరియు ఆలయ సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు.మన దేవాలయంలోని గైడ్కి ఈ ఘనత దక్కడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేసి,ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు. ఇలాగే పనిచేస్తూ మన ఆలయ విశిష్టతను ప్రపంచం నలుమూలల విస్తరించేందుకు కృషిచేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.

# ఇది కూటమి కుట్ర

- సంక్షేమ పథకాలు సైడ్ ట్రాక్ పట్టించేందుకే తెరపైకి లడ్డు
- తిరుమలలో డిక్లరేషన్ బోర్డులు ఏర్పాటు బాధాకరం
- వైకాపా అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత

**అనంతపురం, సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** తిరుమలలో పవిత్రమైన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రమైనటువంటి దేవాల యం పరిధిలో డిక్లరేషన్ బోర్డులతో రాజకీయం చేయడం బాధాకరమని, ప్రజలు అన్నియు గమనిస్తున్నారని, ఎన్నికల్లో కూటమినేతలు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేక ప్రజలను సైడ్ ట్రాక్ పట్టించేందుకే తెరపైకి తిరుపతి లడ్డు బాగోతం తెచ్చారని అనంతపురం వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి తన అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం అనంతపురం జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎగ్గుల శ్రీనివాసులు తదితరులతోకలిసిఅనంతనగరంలోనివెంకటేశ్వరస్వామిటెంపుల్లోకూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధిని ప్రసాదిం చాలని ప్రత్యేక పూజలు చేశారు. ప్రశ్నించడమే పార్టీ హక్కు అనుకుంటూ అధికారంలోకి వచ్చినటువంటి డిప్యూటీ సీఎం కొణిదల పవన్కళ్యాణ్తెలిసి తెలియని సుడిగాలి మాటలు మాట్లాడుతూ రాజకీయంగా మరింత ఎదగాలని చూడడం చూస్తే ఆయన రాజకీయం ఏ పాటితో ఇట్టే తెలుసుకోవచ్చు అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసేలా చూడాలిగాని కక్ష సాధింపు ధోరణితో తమ ప్రియతమ నేత, ప్రజల మనిషి అయిన వైఎస్ జగన్ పై లేనిపోని అవాకులు చవాకులు వాగితే చూస్తూ ఊరుకోమనిఅన్నారు.కార్యక్రమంలో వైసిపి పార్టీ కీ చెందిన పలు అనుబంధ సంఘాల నాయకులు, కార్య కర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు అభివృద్ధి చేసి చూపిస్తాం...ఇది మనందరి ప్రభుత్వం

– పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి – హైందవ సంస్కృతి సాంప్రదాయాలను జగన్ తుంగలో తొక్కారు – మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**కొత్త చెరువు సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమం ,అభివృద్ధి రెండు సమానంగా అమలు చేసి చూపేడుతోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.అభివృద్ధి ఎక్కడ జరిగిందో చేతల్లో చూపిస్తామని ప్రజలకు వెల్లడించారు. కొత్త చెరువు మండల కేంద్రంలోని బీసీ కాలనీలో 16 లక్షలతో మంజూరైన డ్రైనేజ్ కాలువ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతను తీసుకున్న వెంటనే పెన్షన్లను రెట్టింపు పెంచి ప్రతినెలా ఒకటో తేదీన ఉదయం నుంచే సాయంత్రం లోపు పూర్తిగా ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని,వాలంటీర్లు లేకపోయినా వంద శాతం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, కొత్తచెరువు మండలానికి మూడు కోట్ల 29 లక్షలతో అభివృద్ధి పనులు మూడు మాసాల్లోనే తీసుకొచ్చామని, .గత ఐదేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని,అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు చంద్రబాబు నాయుడు నడిఏస్తున్నాడని,పరిపాలన అనుభవం లేని జగన్ వల్ల రాష్ట్రం సర్వనాశనం అయిందని,పరిపాలన లో అనుభవజ్ఞుడైన చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రజల సంక్షేమం తో పాటు రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, కొత్త చెరువులో 58 లక్షలతో అన్న క్యాంటీన్ ను అతి త్వరలో ప్రారంభిస్తామని,అదేవిధంగా దీపావళికి మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమాన్ని చేపడుతుందన్నామని, అలాగే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే విధంగా టీడీపీ ప్రభుత్వం మరో పథకాన్ని అమలు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి నిర్ణయం తీసుకుంటారని, రాష్ట్రం ఎంతో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ మండలానికి రూ.3కోట్ల నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు,డ్రైనేజ్ కాలువ నిర్మాణ పనులు, పింఛన్లు ,ఎన్టీఆర్





ఇల్లు మంజూరు చేసి ప్రజల సమస్యల పరిష్కారం చొరవ చూపుతోందని, గత ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను దశల వారీగా అమ లు చేస్తామని సిందూరరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడు తూ...హైందవ సంస్కృతి సాంప్రదాయాలను జగన్ తుంగలో తొక్కారని,తిరుమల తిరుపతి ఏడుకొండల స్వామి హిందువులకు ఎంతో పవిత్రమైన దేవస్థానం. అలాంటి పుణ్యక్షేత్రంలో వెంకటేశ్వరుని దర్శించుకు నేందుకు ఎంతోమంది భక్తులు నియమా నిబంధనలతో హిందువుల సంస్కృతి సాంప్రదాయల అనుగుణంగా దర్శనానికి విచ్చేస్తారు అనన్య మతస్థులు దర్శనం చేసుకోవాలంటే టీటీడీ నిబంధనల మేరకు ప్రతి ఒక్కరూ డిక్లరేషన్ సమర్పించి వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకోవాలి అలాంటిది వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎలాంటి హిందూ సంస్కృతి సాంప్రదాయాలు పాటించకుండా హిందూ సాంప్రదాయాలను తుంగలో తొక్కి ముఖ్యమంత్రిగా అనేకసార్లు వెంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించాలంటే ఏ ముఖ్యమంత్రి అయినా నిబంధనల మేరకు సతీ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించాల్సి ఉంది. అలా కాకుండా జగన్ అనన్య మత్తస్తులు కావడంవల్ల ఎలాంటి డిక్లరేషన్ ఇవ్వకుండా కోట్లాది మంది హిందువుల భక్తుల మనోభావాలను అయన దెబ్బతీశారని పేర్కొన్నారు. అలాంటి జగన్మోహన్ రెడ్డికి భవిష్యత్తులో ఆ వెంకటేశ్వర స్వామి తగిన శిక్ష వేస్తాడని అందుకు ఆయన శిక్ష అనుభవించక తప్పదని తెలిపారు ఇప్పటికైనా జగన్ తన తప్పు తెలుసుకొని టీటీడీ నియమా నిబంధన మేరకు వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవాలంటే డిక్లరేషన్ సమర్పించి మొక్కులు తీర్చుకోవాలని అయన కోరారు.మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ ముఖ్యమంత్రి సహాయనిధికి 50,000 విరాళం ఎమ్మెల్యే కు అందజేత విజయవాడ వరద బాధితులను ఆదుకు నేందుకు కొత్తచెరువు మండల కేంద్రంలో చెందిన మాజీ జడ్పిటిసి థియేటర్ లక్ష్మీనారాయణ ముఖ్యమంత్రి సహాయ నిధికి 50 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి కి అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు శ్రీనివాసులు రామకృష్ణటిడిపిసీనియర్‌నాయకులుసాలక్క గారి శ్రీనివాసులు' లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచులు మణిక్యం బాబా, శివప్రసాద్, టీడీపీ ,జన సేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం భగత్ సింగ్..

పిఎస్‌యు ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు



**ధర్మవరం సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** నేటి యువతకు భగత్ సింగ్ ఆదర్శమని కనుక ఆయన ఆశయాలతో ముందుకు వెళ్లాలని పి. ఎస్.యువిద్యార్థి సంఘం నాయకులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి.ఎస్.యు విద్యార్థి సంఘం వారు సర్దార్ భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు నిర్వహించారు. భగత్‌సింగ్‌చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షులు నందకిషోర్ మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం నేటి యువతరానికి విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. గొప్ప స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ అని కొనియాడారు. 1907 సెప్టెంబర్ 27న జన్మించిన భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే దేశభక్తిని అణువణువున నింపుకొని దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేశాడన్నారు. వలస పాలకులు జరిపిన జలియన్ వాలాబాగ్ మారణ కాండ ఆయన్ను 12 ఏళ్ళ వయసు గల భగత్ సింగ్ ను ఆలోచింప జేసిందనన్నారు. దేశభక్తిని కలిగించిందన్నారు. సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో ఆయన కరపత్రాలు విసిరి పొగ బాంబులు వేసి విప్లవం వర్ధిల్లాలి అని నినదిస్తూ పారిపోకుండా బ్రిటిష్ పోలీసులకు దొరికిపోయారన్నారు. తరువాత భగత్ సింగ్ కు ఆయన సహచరులైన సుఖదేవ్ ,రాజ్ గురు లకు మరణశిక్షను విధించటం జరిగిందన్నారు.ఈ విధంగా భగత్ సింగ్‌తన23ఏళ్ల జీవితకాలంలో దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో పోరాటలు చేశారన్నారు.ఆయన చూపిన తెగువ, పట్టుదల, సమాజం పట్ల ప్రేమ, బాధ్యతలు వంటి అంశాలు నేటి యువతకు ఎంత స్ఫూర్తినిస్తాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పి.ఎస్. యు. పట్టణ నాయకులు సాయి, చరణ్ తోపాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు

# నూతన సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకారం చేసిన రాజశేఖర్



**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** స్థానిక సబ్ రిజిస్ట్రార్‌గా రంగా రాజశేఖర్ శనివారం కార్యాల యంలో నూతనంగా బాధ్యతలు స్వీకారం చేశారు. ఇది వరలో ఆయన ఆదోని పట్టణంలో విధులు నిర్వర్తించి సాధారణ బదలీల్లో భాగంగా ఇక్కడకు విచ్చేశారు. ఇక్కడ పని చేసిన భాగ్య శేఖర రెడ్డి, చంద్ర మోహన్ ఇతర జిల్లాలకు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతన సబ్ రిజిస్ట్రార్ మాట్లాడుతూ కార్యాలయంలోనిఉద్యోగులతో సమన్వయం చేసుకొని కొనుగోలు, అమ్మకందారులకు పారదర్శకంగా సేవలందిస్తాననాని పేర్కోన్నారు. ఇక్కడ పని తీరు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి,ఉన్నతాధికారులకు నివేదిస్తానని అన్నారు.

# పాలన చేతగాక వెంకటేశ్వరస్వామిపై చంద్రబాబు రాజకీయం

– తలారి రంగయ్య,ఉమామహేశ్వర నాయుడు

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** ఎన్నికల ముందు అమలు కాని హామీలు ఇచ్చి పాలన చేతగాక కలియుగ దైవం వెంకటేశ్వర స్వామితో చంద్రబాబు నాయుడు రాజకీయం చేస్తున్నారని కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య,కళ్యాణదుర్గం వైసీపీ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడు పేర్కొన్నారు 28-09-2024న అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ వైఎస్‌ఆర్సిపి క్యాంప్ కార్యాలయం నుండి ఆర్.డి.టి హాస్పిటల్ వద్ద ఉన్న వెంకటేశ్వరస్వామిగుడివద్దవరకుర్యాలీగా వచ్చి ప్రక్షాళన పూజా కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త తలారి రంగయ్యతో కలిసి ఉమామహేశ్వర నాయుడు పాల్గొన్నారు అనంతరం ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ అమలు గాని హామీలు ఇచ్చి 100 రోజుల పాలన తర్వాత ప్రజల్ని వెంకటేశ్వర స్వామి భక్తులను మభ్యపెట్టే కార్యక్రమంలో భాగంగా లడ్డు కల్తి వివాదాన్ని చంద్రబాబు లేవనెత్తారన్నారు స్వామివారికి సరఫరా చేసే నెయ్యి ట్యాంకర్లలో కల్తీ ఉంటే పరీక్ష నిర్వహించి వెనక్కు పంపే ఆనవాయితీగతతెలుగుదేశంప్రభుత్వంనుంచిఉందని వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో



కూడా అలాగే చేశారని ఉమామహేశ్వరనాయుడు అన్నారు కేవలం సాధ్యం కానీ హామీలను అమలు చేయలేని పరిస్థితుల్లో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే స్వామి భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్నారనిఉమామహేశ్వరనాయుడుఆరోహించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు జడ్పిటిసి సభ్యులు ఎంపీపీలు వైఎస్సార్సీపీ మండల నాయకులు గ్రామ పంచాయతీ సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

# హాకీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు హాకీ కిట్ల పంపిణీ

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో చదువుతున్న సిమ్రాన్ తాజ్ లావిన్ రాఘవ్ హర్షిత్ ప్రీతమ్ విద్యార్థులు హాకీలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందున వారి యొక్క ప్రతిభను గుర్తించి కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమలేని సురేంద్రబాబు గ్రీన్ కో కంపెనీ ద్వారా విద్యార్థులకు హాకీ కిట్లు పంపిణీ చేశారు హాకీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అనంతపురం జోన్ ఏజీఎం సుబ్బారెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ ఫిలిప్ కుమార్ డీన్ తిప్పారెడ్డి ఇన్ చార్జ్ లీలావతి హేమలత పిఈటి అశోక్ హరి అభినందనలు తెలిపారు.



# ప్రధాని నరేంద్ర మోదీ బాటలో మంత్రి సత్యకుమార్ యాదవ్

### పారిశుధ్ధ్య కార్మికుల కాళ్లు కడిగి వారిని సత్కరించిన మంత్రి - స్వచ్ఛభారత్‌కు పారిశుధ్య కార్మికులే వెన్నెముక



**ధర్మవరం సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** స్వచ్ఛభారత్ నిర్మాణానికి పారిశుద్ధ్య కార్మికులే స్ఫూర్తి ప్రదాతలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ కొనియాడుతూ వారి పాదాలు కడిగి, వారిని సత్కరించారు. శనివారం పట్టణంలోని ఎన్.డి.ఏ కార్యాలయంలో మునిసిపల్ పారిశుధ్య కార్మికులతో సమావేశమయ్యారు. పట్టణానికి చెందిన జె.ఆర్ సిల్క్స్ అధినేత జింక రామాంజనేయులు అందించిన దుస్తులను మంత్రి సత్ర కుమార్ యాదవ్ కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. కార్మికులు ప్రతిరోజు సమాజానికి అందించే సేవలు ఎంతో కీలకమైనవన్నారు. వారి సమర్ధవంతమైన పనితీరు వల్లనే మన పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కార్మికుల సంక్షేమం, అభివృద్ధిపై మునుపటి కంటే మరింత దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ గత 30 సంవత్సరాలుగా మున్సిపాలిటీలో పని చేస్తూ అమూల్యమైన సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులు ఎస్. సాలమ్మ, ఎం పెద్ద నాగప్పల కాళ్లు కడిగారు. వారిని సత్కరించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు కేశవ,పార్థ, శ్యాంసన్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, డి.చెర్లోపల్లి నారాయణ స్వామి,జింక చంద్ర, గోట్లూరు చంద్ర సాకే ఓబులేష్, కోటి బాబు తదితరులు పాల్గొన్నారు.



# వేరుశనగ పంటకు భారీ నష్టం : నష్టపరిహారం మంజూరు చేయాలి



**రాప్తాడు, సెప్టెంబరు 28, మనంన్యూస్:** అనంత జిల్లాలో రైతులు సాగు చేసిన వేరుశనగ పంటకు సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పంట చేతికందలేదు. నష్టపోయిన రైతులందరికీ పరిహారం మంజూరు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రాప్తాడులో దెబ్బతిన్న వేరుశెనగ పంటను పరిశీలించారు. రైతు సంఘం నాయకులు మాట్లాడుతూరాప్తాడు మండల కేంద్రంలో రైతు పామల్ల కొండప్ప 7ఎకరాలు వేరుశనగ పంట సాగు చేయడం జరిగింది. పంట దిగుబడి రావడానికి ఇతను తన పంటకు మూడు సార్లు డి.ఎ.పి మందులను, ఎరువులను,వినియోగించడంజరిగింది. సేద్యం ఖర్చులు 20వేల రూపాయలు, 12,000వేల రూపాయలు మందులకు పెట్టుబడి పెట్టడం జరిగింది. ఇతర కూలీల ఖర్చులతో ఈ రైతుకు దాదాపుగా ఎకరానికి 30 వేల నుంచి 35 వేల వరకు ఖర్చు వచ్చింది. పంట దిగుబడి లేక రైతు ఆందోళన చెందుతున్నాడు. ఇతనితో పాటు చుట్టుపక్కల రైతులు తద్వారా గ్రామాల వారిగా రైతులు ఇదే ఆందోళనచెందుతున్నారు. జిల్లాలోపంటలదిగుబడుల, రైతులయొక్క పరిస్థితుల గురించి, వివరిస్తూ రైతన్నల సమక్షంలో మాట్లాడుతూ పంటల వలన నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయాన్ని అందించగలరని వేరుశనగపంట రైతులు ఆశిస్తున్నారని. అంతే కాకుండా వేరే ఇతర వ్యవసాయ రంగం రైతులు కూడా జిల్లాల నుండి రాష్ట్ర వ్యాప్తంగా కూడా ప్రభుత్వం నుండి పంటల యొక్క నష్టం, గురించి ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం రైతులకు అందించాలని మేము కోరుతున్నాము జిల్లా కార్యదర్శి రాంభూపాల్, రైతులు పరిస్థితులు గురించి ప్రభుత్వాలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు మండల సి.పి.ఎం. అధ్యక్షుడు ఏం. పోతులయ్య, జిల్లా కమిటీ సభ్యుడు టి. రామాంజనేయులు,కౌలు రైతు సంఘం అధ్యక్షుడు కదిరప్ప, రైతులు సుబ్బిరెడ్డి, వెంకట్రాముడు, గాండ్లపర్తి పోతులయ్య, జి. వెంకట రాముడు మొదలగు రైతులు ఈ వేరుశనగ పంట నష్టం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# విద్యార్ధి సంఘాలు డబ్బులు డిమాండ్ చేస్తున్నాయి...

### ఆరోగ్య శాఖామంత్రికి ఫిర్యాదు



**ధర్మవరం సెప్టెంబర్ 28 మనంన్యూస్** : ధర్మవరం పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు శనివారం వైద్య ఆరోగ్య శాఖామంత్రి గారిని కలసి తమ తమ పాఠశాలలో ముఖ్యంగా విద్యార్థి సంఘ నాయకులమని చెప్పి విద్యార్థులుకానివారుఅనగాకొంతమంది ఎటువంటి రెగ్యులర్ విద్యను అభ్యసించ కుండా వివాహము జరిగి పిల్లలు కలిగి ఉన్నప్పటికీ వారు దూరవిద్య కోర్సులను చేస్తూ వారే సంఘాలను నెలకొల్పుకొని వివిధ కారణాలను చూపుతూ డబ్బులను డిమాండ్ చేయడం జరుగుతోందని, అటువంటి వారిపై చర్యలు గైకొనాలని కోరుతూ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థ యాజమాన్యాలు పాఠశాలలను సక్రమంగా నడుపుకోవడానికి గాని, ఇతరత్రా నిత్య విద్యాబోధన కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి గాని వీలుండక భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక ఈ సమస్యలను నుండి మాకు రక్షణ కల్పించవలసినదిగా వారు తెలిపారు. అదేవిధంగా పట్టణము యొక్క డీఎస్పీ అర్బన్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లను కలిసి వినతి పత్రాన్ని సమర్పించగా వారు సానుకూలంగా స్పందించడం జరిగినది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ధర్మవరం పట్టణంలోని అన్ని ప్రైవేటు విద్యా సంస్థల యొక్క కరెస్పాండెంట్లు పాల్గొన్నారు.

# వైసిపి ఆధ్వర్యంలో గుడిబండ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు

### సిఎం చంద్రబాబుకు మంచి బుద్దిని ప్రసాదించు స్వామి - మండల కన్వీనర్ సర్పంచ్ యంజేర గౌడ్

**గుడిబండ(మడకశిర), సెప్టెంబర్ 28,మనంన్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు, వైసిపి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు మండల కేంద్రమైన గుడిబండలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు ఎన్డిఏ వందరోజుల పాలనలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి గాలికివదిలేసి, తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి భక్తుల మనోభావాలను దెబ్బతీసేవిదంగా ఎంతో పవిత్రమైన శ్రీవారి ప్రసాదం లడ్డుపట్ల చంద్రబాబు అనవసరమైన, అసత్య ప్రచారం చేస్తుండడం దురదృష్టకరమన్నారు. శ్రీ వారి భక్తులకు మనోధైర్యం కల్పించేందుకు వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరుమల తిరుపతికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని యావత్ ఏడుకొండల స్వామి వారి భక్తులను కాపాడాలని కోరుకోవడానికి వస్తే దాన్ని కూటమీ ప్రభుత్వం ముందు డిక్లరేషన్ ప్రకటించిన తర్వాతే స్వామి వారిని దర్శించుకోవాలని ఆంక్షలు పెట్టడం సమంజసమేనానన్నారు. ఇప్పటికైనా వాస్తవాలను తెలుసుకుని తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడవలసినదిగా ఆయన హితవుపలికారు. మండలంలోనిప్రతిపంచాయతీకేంద్రంలోసర్పంచులు ఆధ్వర్యంలోదేవాలయాలలోవైసిపిశ్రేణులుపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడిబండ సర్పంచ్ జిబి కరుణాకర్ గౌడ్, బిసి నాయకుడు కొంకల్లు వాల్మీకి శివకుమార్,జడ్పీటీసీభూతరాజు,దళితనాయకుడు రాయుడు,జవనడుకు గిరిధర్,తాళ్లికెరసర్పంచ్‌రంగస్వామి,మండలనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గోవు గోష విను గోవిందా కార్యక్రమం చేపట్టిన బిజెపి నాయకులు



**గుత్తి సెప్టెంబర్ 28 మనంన్యూస్:** గుత్తి మున్సిపాలిటీలోని బిజెపి నాయకులు బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి ఆదేశాలతో, జిల్లా అధ్యక్షుడు సండిరెడ్డి శ్రీనివాసులు సూచన మేరకు తిరుపతి లడ్డుపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన వస్తున్న ఆరోపణ కు ప్రత్యామ్నాయం దోష నివారణకొరకు రేపు ఆదివారం ఉదయం 8 గంటలకు అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం పెద్దవడుగూరు మండలం టౌన్ సమీపాన గుత్తిరోడ్డు నందు ఉన్న కాశిరెడ్డి నాయన స్వామి దేవస్థానం వద్ద ఉన్న గోశాల నందు గోవుకు పూజ గోవు గోష విను గోవిందా అనే ప్రత్యేక పూజ అనంతపురం జిల్లా బిజెపి కిషన్ మోర్చా ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి అనంతపురం జిల్లాలోని బిజెపి పార్టీ కిషన్ మోర్చా జిల్లా లోని రాష్ట్ర పదాధికారులు జిల్లా కమిటీ జిల్లా పదాధికారులు మండల అధ్యక్షులు మండల నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరుచున్నాము ఈ కార్యక్రమానికి దూర ప్రాంతము అనే భావన ఉన్నవారు ఈ ప్రాంతానికి రాలేని వారు మీరు ఉన్న మీ స్థానిక గోమాత కలిగిన ఏదైనా దేవస్థానం నందు ఈ యొక్క గోపూజని చేయగలరని ఆశిస్తున్నాము.

# యర్రబల్లిలో ఉచిత వైద్య శిబిరం



**ఓడి చెరువు, సెప్టెంబర్ 28, మనంన్యూస్:** మండలంలోని తంగేడుకుంట పంచాయతీ ఎం. ఎర్రబల్లిలో శనివారం వైద్య ఆరోగ్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో పదేళ్ల బాలికకు డెంగ్యూ జ్వరం సోకడంతో గ్రామ వీధుల్లో ఫాగింగ్ చేశారు. దోమకాటుతో డెంగ్యూ, విష జ్వరాల వ్యాప్తి అధికంగా ఉంటుందన్నారు. దోమ కాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వైద్యులు స్థానికులకు అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది గ్రామంలో ఇంటింట సందర్శన, ఫీవర్ సర్వే చేసారు. ఇంటి పెరటి పరిసరాల్లోని నీటితొట్టెల్లో లార్వ నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే నీటి తోట్టెలను శుభ్రం చేసుకొని, డ్రై డే నిబంధనలను పాటించాలని స్థానికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కదిరి మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ దేవ్లానాయక్ , సూపర్వైజర్లు శశిధర్, విజయ కుమారి, ఆరోగ్య సిబ్బంది బిందు భార్గవి, మద్దిలేటి మనోహర్, శ్రీనివాసులు రెడ్డి, అఖీల, సురేంద్ర, ఆశా కార్యకర్తలు జోత్స్న, కుల్లయమ్మ, ముని రత్నమ్మ, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీలకు సత్యసాయి జిల్లా విద్యార్థినులు ఎంపిక

**ధర్మవరం సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 30 నుండి అక్టోబర్ 10వ తేదీ వరకు జార?ండ్ రాజధాని రాంచిలో జరుగుతున్న 14 వ జాతీయస్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీలలో పాల్గొనబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు సత్యసాయి జిల్లాకు చెందిన పావని,ప్రవిత, సింధులు ఎంపికయ్యారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు కోచ్‌గా సత్యసాయి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ హాకీ కోచ్ ఎస్. హస్సేన్ వ్యవహరించనున్నారు. ఎంపికైన క్రీడాకారిణిలను హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రెటరీ బి. సూర్యప్రకాష్, సత్యసాయిజిల్లా హాకీ అసోషియేషన్ అధ్యక్షులు బీ.వీ.శ్రీని వాసులు, గౌరవాధ్యక్షులు బండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్,వైస్ ప్రెసిడెంట్ ఉడుముల రామచంద్రలు అభినందించారు. కార్యక్రమంలో గౌరీ ప్రసాద్, మహమ్మద్ అస్లాం, ఊకా రాఘవేంద్ర,ట్రెజరర్ అంజన్న,జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్,చందు, డైరెక్టర్లు మారుతి, ఇర్షాద్ , అమునుద్దీన్ ,కిరణ్ లు హర్షం వ్యక్తం చేసి ఎంపికైన క్రీడాకారిణులను అభినందించారు.



# చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించు స్వామీ..!



- స్వార్థ రాజకీయాలకు తిరుమల శ్రీవారిని వాడుకోవడం దురదృష్టకరం
- జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి
- వైసీపీ శ్రేణులతో కలిసి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**అనంతపురం, సెప్టెంబర్ 28 మనం న్యూస్ ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని కలియుగదైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.శనివారం ఆయన వైసిపి శ్రేణులతో కలసి నగరంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి లడ్డూ విశిష్టతకు, తిరుమల పవిత్రతకు కూటమి నేతలు భంగం కలిగించారన్నారు. చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయడంతో పాటు స్వామివారి ఆగ్రహం రాష్ట్ర ప్రజలపై పడకూడని వెంకటేశ్వర స్వామిని ప్రార్థించామన్నారు. కార్యక్రమానికి వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.పూజల అనంతరం దేవాలయం వెలుపల వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వ్యవస్థలను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. చివరకు కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని కూడా వాడుకోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రపంచమంతా వెంకటేశ్వరస్వామిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారని, ఎంతో విశిష్టత ఉన్న తిరుమల లడ్డూపై చంద్రబాబు దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. లడ్డూను స్వార్థ రాజకీయాల కోసం చంద్రబాబు వాడుకున్నారని ప్రజలకు తెలిసిపోయిందన్నారు.అందుకే తిరుమల పర్యటనకు జగన్ వెళ్తుంటే అడ్డంకులు సృష్టించారన్నారు.ఇతర రాష్ట్రాలను నుంచి తీసుకొచ్చి మత కలహాలు సృష్టించాలనుకున్నారని ఆరోపించారు. ఇది ఎంతో బాధాకరం, అత్యంత హేయనీయమని అన్నారు. ఇందులో జనసేన, బీజేపీ భాగస్వాములు కావడం దురదృష్టకరమన్నారు. చంద్రబాబు ఘోర అపచారం చేసిన నేపథ్యంలో స్వామివారి ఆగ్రహం ప్రజలపై పడకుండా ఉండాలనే ఆలయాల్లో పూజలు చేసామన్నారు. పాపాత్ములను శిక్షించాలని వేడుకున్నామన్నారు. డిక్లరేషన్ పేరుతో కుట్రలు చేశారని, వైఎస్ జగన్ సీఎం కాకముందు, సీఎం అయ్యాక కూడా తిరుమల శ్రీవారిని అనేకసార్లు దర్శించుకున్నారని గుర్తు చేశారు. వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదాలు ఉండబట్టే తండ్రీకొడుకులైన వై.ఎస్. రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిలకు బ్రహ్మోత్సవాల వేళ పట్టు వస్త్రాలు సమర్పించే భాగ్యం కలిగిందని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి 100 రోజుల పాలన పూర్తిగా వైఫల్యం చెందిందని, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేకపోయారని విమర్శించారు. పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి తిరుమల శ్రీవారిని చంద్రబాబు వాడుకున్నారన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు




**అనంతపురం, సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ, నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్ భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకొని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పిపించారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం విష్ణు ప్రియ, ఎస్ ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకుడు సుంకర రమేష్ హాజరై మాట్లాడుతూ.. భగత్ సింగ్ లాంటి దేశభక్తిని నేటి యువత స్ఫూర్తిని పునికి పుచ్చుకొని, ఆయన స్ఫూర్తిని మీరు కూడా సమాజానికి చాటి చెప్పాలన్నారు. మీ ప్రవర్తన సమాజం పట్ల ఉండాలని ఇంకిలాబ్ జిందాబాద్ అనే నినాదాలు ఇచ్చి సమాజంలో చైతన్యానికి పిడికిలి బిగించిన గొప్ప సామాజిక వాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఎడిషన్ సొసైటీ సభ్యులు ప్రసిల్లా, జయ, బాలాజీ రావు, కురుబ మహేంద్ర ధోని, ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తేజస్విని, భరత్ సాయి, సంతోష్ నాయక్, ఎర్రి స్వామి, అమృత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచ్ వాగేష్ ఆధ్వర్యంలో శ్రీ చోళమాంభదేవి, శ్రీ శనేశ్వర స్వామిలకు పూజలు



**అమరాపురం, సెప్టెంబర్ 28,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలో శనివారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసిపి వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు శ్రీ చోళమాంబదేవి, శ్రీ శనేశ్వర స్వామి వారి దేవాలయాలలో ప్రత్యేక పూజలు జరిపించారు. మహామంగళ హారతి, తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాగేష్ మాట్లాడుతూ ఎన్డిఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వందరోజులు గడుస్తున్న ప్పటికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం అతిదారుణమన్నారు. ఇదే విషయాన్ని ప్రజలను మభ్యపెట్టేందుకు ఎంతో పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి ప్రసాదం లడ్డులో వివిధ జంతువుల అనవాళ్లతో కల్తీచేసారని సిఎం చంద్రబాబు అనవసరంగా, నిరాధరణమైన ఆరోపణలు చేస్తూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని వాడుకుంటూ భక్తుల మనో భావాలను దెబ్బతీసేందుకు కుళ్ళు, కుతంత్రాలు చేయడం ఎంతో బాదాకర విషయమన్నారు. దీనిని నిరసిస్తూ ప్రజలకు మంచి జరగాలని మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి శనివారం శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించేందుకు తిరుమల తిరుపతికి వస్తారన్న సమాచారం అందుకున్న సిఎం చంద్రబాబు దేశంలోనే ఎక్కడకూడలేని విదంగా శ్రీవారిని దర్శించుకోవాలంటే డిక్లరేషన్ తీసుకోవాలని ఆంక్షలు లేవనెత్తడం దురదృష్టకం మన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో కుటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నికల హామీలను



తుంగలోతొక్కేసిఅన్నివ్యవస్థలను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారన్నారు. చివరకు కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామిని కూడా వాడుకోవడం ఎంతో బాదాకర మన్నారు. యావత్ ప్రపంచమంతా శ్రీ వారిని ఎంతో భక్తి శ్రద్దలతో పూజిస్తారని అలాంటి స్వామి వారి ప్రసాదం పవిత్ర లడ్డుపై సిఎం చంద్రబాబు దుష్ప్రచారం చేస్తుండం దురదృష్టకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలుహనుమంతరాయ, ధనుంజయ, నాగభూషణ్, తదితరులు నాయకులు జె కె నరసింహామూర్తి, జోగేంద్ర,తిప్పేస్వామి,దొడ్డయ్య,నాగన్న తదితరులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రి వద్ద అన్నదాన కార్యక్రమం



**అనంతపురం సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ 'పుట్టినిల్లు' ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు హరినాథ్ రెడ్డి, సౌజన్య దంపతుల కుమార్తె చిరంజీవి ఎన్ఎం పల్లవి పుట్టినరోజును పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ.. పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయడం ద్వారా పుణ్యం వస్తుందన్నారు. సంపాదించిన సంపదలో కొంతధనంఅవసరంలోఉన్నవారికి వినియోగించడం గొప్ప విషయ మన్నారు. ఆసుపత్రి వద్ద సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుబ్రహ్మణ్యం, సుబ్బారావు, ఓబుళపతి, రవికుమార్, మణిదీప్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలంటూ...

## వైసిపి ఆధ్వర్యంలో శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు

**అమరాపుం, సెప్టెంబర్ 28,మనంన్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని వైసిపి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రమైన శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అదేవిధంగా మండలంలో వివిధ దేవాలయాలలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు కలసి పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఎంపిపి ఈరన్న, జడ్పీటీసీ స్వారక్క,మండల కన్వీనర్ త్రిలోక్, తదితరులు మాట్లాడుతూ స్వార్థ రాజకీయాలకు సిఎం బాబు శ్రీవారిని వాడుకోవడం దురదృష్టకర మన్నారు. రాష్ట్రంలో మత కలహాలు సృష్టించాలను కోవడం ఎంతో బాధాకరమన్నారు.వందరోజులు ఎన్డిఎ పాలనలోవైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. స్వామివారి ఆగ్రహం ప్రజలపై పడకూడదనే వైసిపి ఆధ్వర్యంలో దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని శ్రీ సిద్దేశ్వర స్వామి వారిని వేడుకున్నారు.శ్రీవారి ప్రసా దం లడ్డూ విశిష్టతకు, తిరుమల పవిత్రతకు కూటమి నేతలు భంగం కలిగించారని, చంద్ర బాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయడంతో పాటు స్వామివారి ఆగ్రహం రాష్ట్ర ప్రజలపై పడకూడని ప్రార్థిం చా మని వారు తెలిపారు.వైసీపీ అధినేత, రాష్ట్ర మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు దేవాలయాలలో ఉద్యమంలావైసిపి శ్రేణులు పూజలు నిర్వహించడం విశేషం.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటివక్కలిగా కార్పొరేషన్‌మాజీడైరెక్టర్ గగనతస్వీర్ గౌడ, సర్పంచులు,ఎంపీటీసీలు,పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు,పాల్గొన్నారు.



## ప్రభుత్వం 80 శాతం రాయితీతో అందిస్తున్న ఉలవలను సద్వినియోగం చేసుసుకోండి

– టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ

**మడకశిర, సెప్టెంబర్ 28,మనంన్యూస్:** ప్రత్యాన్మయ పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం 80 శాతం రాయితీతో అందిస్తున్న ఉలువలను రైతులు సద్వినియోగంచేసుకునిలబ్ధిపొండాల్సిందిగామడకశిర మండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ తెలిపాడు.మడకశిర మండలం, పంచాయతీ కేంద్రమైన మెళవాయిలోని రైతు సేవకేంద్రంలో పంచాయతీ రైతులకువిత్తనఉలువలనుపంపిణీ చేసారు,స్థానిక రైతు సేవా కేంద్రం ఇంచార్జీ లావణ్య ఆధ్వర్యంలో జరిగిన ఉలవలు పంపిణీ కార్యక్రమానికి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ తదితరులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులునాగరాజు,హనుమంతరాయప్ప,రాజూ,అరుణ్ రెడ్డి, మల్లికార్జున, సంతోష్, డీలర్ రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ గోవింద్,రైతులు పాల్గొన్నారు.



# బాధ్యతతో కష్టపడు భవిష్యత్తు ఉంటుంది



**టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్**

**అనంతపురం సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** బాధ్యతతో కష్టపడి పనిచేస్తే భవిష్యత్తు బాగుంటుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ మెంబర్ పోతుల లక్ష్మినరసింహులుకుసూచించారు. శుక్రవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మొదటి జాబితా నామినేటెడ్ పదవులలో పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర మెంబర్ పోతులలక్ష్మినరసింహులు అవకాశం కల్పించడంతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగాపల్లాశ్రీనివాస్‌యాదవ్ పోతుల లక్ష్మి నరసింహులుతో బాగా కసిగా పనిచేస్తే నీకు మంచి భవిష్యత్తు సొంతమవుతుందన్నారు. ప్రతిపక్షంలో ప్రతిరోజు బాగా కార్యక్రమాలునిర్వహించావుకాబట్టే..నీకు రాష్ట్ర డైరెక్టర్‌గా నియమించబడ్డావని, ఇలాగే మీ చేనేత సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కారం చూపితే ఆ వర్గాలలో నీకు, మన ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. రాష్ట్రమంతా ప్రజలు ఎన్డీయే కూటమి ప్రభుత్వం'ఇదిమంచిప్రభుత్వం'అంటున్నారని, తెలుగు దేశంపార్టీలోచేనేతలు ఆర్థికంగా, అభివృద్ధి, రాజకీయంగా కూడా మంచి అవకాశాలు అందిస్తామని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ప్రత్యేక చొరవతో తాగునీటి సమస్యకు చెక్

– కృతజ్ఞతలు తెలిపిన గొల్లహట్టి ప్రజలు మహిళలు



**రొళ్ల(మడకశిర), సెప్టెంబర్ 28, మనంన్యూస్:** మడకశిర ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు ప్రత్యేక చొరవతో రొళ్ల మండలం, ఎం. రాయపురం పంచా యతీ, సిగమత్తగట్ట గొల్లహట్టిలో నెలకున్న తాగునీటి సమస్యను అధికారులు పరిష్కరించడంతో గొల్లహట్టి ప్రజలు, మహిళలు ఎమ్మెల్యే రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల్లో భాగంగా విచ్చేసిన ఎమ్మెల్యే దృష్టికి సిగమత్తగట్ట గొల్లహట్టిలో నెలకున్న తాగునీటి సమస్యతో చాల ఇబ్బందులు పడుతున్నామని వివరించిన విషయం తెల్సిందే. ప్రజల దాహం తీర్చడానికి శనివారం కొత్తగా బోరుబావిని త్రవ్వించగా పుష్కళంగా నీరు పడడంతో గొల్లహట్టి ప్రజల ఆనందానికి అవదులేలేక పోయింది. ఈ నేపథ్యంలో గొల్లహట్టి ప్రజలు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే రాజుకు ప్రత్యేక ధన్యవాదాలు, కృత్ణతలు తెలియజేశారు.

## సికె పల్లి ఎస్ఐగా సత్యనారాయణ



**చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్ 28 మనంన్యూస్:** సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న ఉత్తర్వులు మేరకు పోలీస్ అధికారులు సాధారణ బదిలీలలో భాగంగా శనివారం చెన్నేకొత్తపల్లి ఎస్ఐగా సత్య నారాయణ నియమితులయ్యారు. బాధ్యతలు తీసుకున్న ఎస్ఐనీ పోలీసు సిబ్బంది పరిచయం చేసుకొని, మండలంలో శాంతి భద్రతలు గురించి చర్చించడం జరిగింది.

## ప్రపంచ రేబిస్ దినోత్సవం

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** నేడు అనగా 28.9.2024 తేదీన ప్రపంచ రేబిస్ వ్యాధి దినోత్సవం ఈ సందర్భంగా కళ్యాణదుర్గం పరిధిలోని మనుషలకు మరియు పశువులకు ముఖ్యంగా కుక్క కాటు ద్వారా వ్యాప్తి చెందే రేబిస్ వంటి ప్రాణాంతక వ్యాధి ప్రబలకుండా కాపాడుట కొరకు సహయ సంచాలకులు డాక్టర్ ఎన్ శ్రీనివాస్ గుప్తా మరియు మండల పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో పాఠశాలలు యందు పిల్లలకు రేబిస్ వ్యాధి వ్యాప్తి నివారణ చర్యలు మరియు కుక్క కరిచినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పిల్లలకి అవగాహన కల్పించడం జరిగినది కళ్యాణదుర్గం ముద్దినాయునిపల్లె గోళ్ళ పశు వైద్యశాలలలో రైతు సేవా కేంద్రాల నందు వీధి కుక్కలకు ఉచిత రేబిస్ టీకాను వేయడం జరిగినది ఈ కార్యక్రమంలో 74 కుక్కలకు పిల్లులకు ముందస్తు రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ పశు గణ సహాయకుడు రామమూర్తి ల్యాబ్ టెక్నీషియన్ గుల్షాద్ బేగం పశు సంవర్ధక సహాయకుడు ఎర్రిస్వామి అటెండర్స్ వెంకటరమణ శివ పాల్గొన్నారు



## ఆర్ఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడిగా ఎండీ నాగభూషణం



**అనంతపురం సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ఈఎఫ్) రాష్ట్ర శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎండీ నాగభూషణం నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఆర్ఈఎఫ్ రాయలసీమ అధ్యక్షుడిగా ఇంతకుమునుపు పని చేశారు. ఎండి నాగభూషణం నియామకాన్ని ఆర్ఈఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ హెచ్.రామచంద్ర ప్రకటించారు. శనివారం స్థానిక రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో నిర్వహించిన ఆర్ఈఎఫ్ కార్యవర్గ సమావేశంలో సభ్యులందరి ఆమోదంతో ఎండీ నాగ భూషణంను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రామచంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఉద్యోగుల రాజ్యాంగబద్ధంగా వచ్చిన హక్కుల కోసం, వారి ప్రయోజనాల కోసం పోరాడుతూ.. మరోవైపు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా ఈ వర్గాల చైతన్యం కోసం నిరంతరం పని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నికైన సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ.. రిజర్వేషన్ ఉద్యోగుల ప్రయోజనాలే లక్ష్యంగా పని చేసి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోనూ, మండలాల్లోనూ కమిటీలు నియమించి సంఘాన్ని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా బహుజనుల చైతన్యవంతం చేసి రాష్ట్ర వ్యాప్తంగా వారిని సంఘటితం చేయనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఉద్యోగులు సమస్యలపై మరింత పటిష్టమైన ప్రజాస్వామ్య ఉద్య మాలను కొనసాగించనున్నట్లు ఎండి నాగభూషణం తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రగౌరవాధ్యక్షుడు వలగొండ రామకృష్ణ, జిల్లా గౌరవాధ్యక్షుడు కోటి మల్లేష్, అర్ఈఎఫ్‌నాయకులుడాక్టర్‌బొడిగొల్ల నాగేశ్వరావు, ఉమాశంకర్, కుళ్లాయప్ప, నాగన్న, శ్రీకాంత్, నారాయణస్వామి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఆధ్వర్యంలో జమ్మలబండ దేవాలయంలో ప్రత్యేక పూజలు



– మండల బిసి సెల్ అధ్యక్షుడు పాండురంగప్ప

**మడకశిర, సెప్టెంబర్ 28,మనంన్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గుడిబండ మండలం, జమ్మలబండ పంచాయతికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలసి శనివారం భూతప్ప కనుమలో ఉన్న శ్రీ భూతప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వైసిపి మండల బిసి సెల్ అధ్యక్షుడు పాండురంగప్ప తెలిపారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ ఎన్ డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు చెప్పుకునేందుకు ఏమి లేనందున ప్రజలను మభ్య పెట్టేందుకు సిఎం చంద్రబాబు అనవసరంగా తిరుమలతిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసేందుకు శ్రీ వారి పవిత్రమైన ప్రసాదం లడ్డులో పలు జంతువుల ఆనవాళ్లతో కల్తీ చేసారని అపప్రచారం చేయడం న్యాయమేనా అంటూ ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం ప్రభుత్వం మీ చేతుల్లోనే ఉన్నందున సిబిఐ విచారణ జరిపించి బాధితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుని సిఎం నిజాయతీని నిరూపించుకోవాలి తప్పా ఇలా గత ప్రభుత్వంపై బురదచెల్లడం సమంజసం కాదన్నారు. కలియుగ దైవం శ్రీవారిని ఎన్డిఏ ప్రభుత్వం అనవసరంగా అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నందున వాటి నుంచి శ్రీ వారి భక్తుల మనోభావాలకు ఎలాంటి నష్టం జరగకూడదన్న ధ్యేయంతో, ప్రజల్లో మనోధైర్యం నింపేందుకు మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీ ఏడుకొండల స్వామి కిప్రత్యేక పూజలు జరిపించాలన్న సంకల్పంతో తిరుమల తిరుపతి వస్తే అడ్డుకునేందుకు కూటమి నాయకులు కుట్రలు చేస్తూ వైసిపి శ్రేణులకు పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వడం దురదృష్టకరమ్మన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిరిధర్, ఈరన్న, కెకాతి శివరాజ్, చంద్రప్ప, శివకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ రాజ్, కుమార్,ధనుంజయ్ వార్డ్ మెంబర్ రామకృష్ణప్ప, నాగన్న, వైఎస్ఆర్సిపి, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతలో స్వేచ్ఛాకాంక్షని రగిల్చిన విప్లవ జ్యోతి భగత్ సింగ్

అనంతలో 117 జయంతి వేడుకలు

**అనంతపురం సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా అనంతపురం ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించరు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆనంద్ కుమార్, హనుమంతు రాయుడు, జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు సంతోష్ కుమార్, కుల్లాయి స్వామి మాట్లాడుతూ.. భగత్ సింగ్ దేశ స్వతంత్రం కోసం వీరోచిత పోరాటం చేసి దేశ స్వతంత్రం కోసం 23 ఏళ్లకు ఉరికంబాడిన ముద్దాడిన యోధుడు భగత్ సింగ్ అని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడిరచి స్వేచ్ఛ కోసం, సమానత్వం కోసం, దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేశారని తెలిపారు. అసమానతలు తొలగిపోవాలంటే సోషలిజమే మార్గమని నమ్మి, అందుకోసం యువత పోరాడాలని ఆ రోజే కోరారని గుర్తు చేశారు. ఈరోజు కోట్లాది మంది సామాన్య ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసిన పాలకులు కొద్దిమంది పెట్టుబడిదారుల సేవలో తరిస్తున్నారని, దేశాన్ని పట్టి పీడుస్తున్న నిరుద్యోగం, ధరలు, పేదరికం, నిరక్షరాస్యత, ఆకలి చావులు, రైతు ఆత్మహత్యలు, మహిళలపై అఘాయిత్యాలు, దళితులపై దాడులు అంతరించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అని, అదే భగత్ సింగ్‌కు మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు. అవినీతి రహిత, అసమానతలు, దోపిడీ



లేని సమాజం కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. దేశంలో ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు విశృంఖలంగా కొనసాగుతున్నాయి. టిని చూస్తుంటే షహీద్ భగత్‌సింగ్ కలలుగన్న సమసమాజం ఈ దేశంలో ఇంకా అందనంత దూరంలోనే ఉండిపోయిందని అర్థమవుతోంది. స్వాతంత్ర్య సమర వీరులు కలలుగన్న సమ సమాజాన్ని నిర్మించడానికి.. షహీద్ భగత్‌సింగ్ తాత్విక చింతనను, ఆయన ఆశయాలను కొనసాగించడమే సరైన నివాళిని యువతను కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ కృష్ణ, ధనుజయ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ వంశీ, చందు, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మంజునాథ్, ఉమామహేష్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చాందు, శ్రీనివాస్, రాజశేఖర్, సురేంద్ర, అభినవ్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# మన దేవాలయాలను కాపాడుకుందాం



**అమడగూరు సెప్టెంబర్ 28 మనంన్యూస్** : మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవాలయంలో జరిగిన విశ్వ హిందూ పరిషత్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ మండల నాయకులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా హిందువులందరు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల శ్రీవారి ఆలయం పవిత్రతను దెబ్బతీసేలా గత వైస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో శ్రీవారి లడ్డు ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వు వాడారని సాక్షాత్తు రాష్ట్ర సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు వెల్లడించిన విషయం కోట్లాది హిందువులను ఎంతో క్షోభకు గురి చేసింది. 2019 నుండి 2024 మధ్య శ్రీ జగన్ మోహన్ రెడ్డి పాలనలో అంతర్వేదిలో రథదగ్ధం , రామతీర్థంలో శ్రీ రాముని విగ్రహ శిర చ్ఛేదం , హిందూ దేవాలయాల పై దాడులు, విగ్రహాల ధ్వంసం, బలవంత మత మార్పిడులు , ఎటువంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ప్రార్ధన మందిరాలు నిర్మాణం , దేవాలయాల ఆస్తుల ఆక్రమణ ,హిందువుల పండగల పై ఆంక్షలు , తిరుమల , శ్రీశైలం, బెజవాడ కనకదుర్గమ్మ గుడి వంటి ప్రముఖ హిందు పుణ్యక్షేత్రాల్లో అన్యమతస్తుల నియామకం, ధార్మికతను దెబ్బతీస్తూ వ్యాపార కార్యకలాపాలు ప్రోత్సహించడం వంటి అనేక హిందూ వ్యతిరేక కార్యకలాపాలు జరిగాయి. తిరుమలలో నిత్యం జరిగే అన్నదానంలో నాణ్యతా లోపాలు , దర్సనాల టిక్కెట్లు అమ్మకాలు , సౌకర్యల కల్పన , అభివృద్ధి పేరిటి చేపట్టిన పనుల్లో నిధుల దుర్వినియోగం , టీటీడీ నిధులు మల్లింపు వంటి అనేకఆరోపణలువచ్చాయి.గతప్రభుత్వంలోహిందువులమనోభావాలు దెబ్బ తీస్తూ ఇటువంటి అసంఖ్యాక సంఘటనలు జరిగిన క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పైన పేర్కొన్న అన్ని అంశాలపై దర్యాప్తు చేసి ,నిందితులను చట్టం ముందుకు తీసుకు వచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, అమడగూరు మండల అధ్యక్షులు ఇందుకూరి సురేంద్రారెడ్డి, ఎస్ టి జోనల్ ఇంచార్జి హరినాయక్, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది.ఈకార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయుకులు ఐ రాము, సుబ్బిరెడ్డి, తిప్పన్న,నరసింహులుహిందూప్రచారక్వెంకట్టీడీపీ నాయుకులు పాల్గొన్నారు.

# టిడిపి నే శ్రీవారి లడ్డును అవమానిస్తోంది

మండల వైసీపీ నాయకులు



**చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్ 28 మనంన్యూస్** : రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం చెన్నేకొత్తపల్లి మండల వైసీపీ నాయకులు మండల కేంద్రానికి సమీపాన ఉన్న వెంకటేశ్వర స్వామి కనుమ నందు తిరుమల శ్రీవారి లడ్డు వివాదంపై కనుమ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు సమావేశం నిర్వహించారు. ముందుగా స్వామి వారికి పూల హారము, టెంకాయ సమర్పించారు. వైసిపి నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీవారి లడ్డు ప్రసాదంలో వాడే నెయ్యి కల్తీ జరిగిందంటూ చేసిన ఆరోపణలు అవస్తవాలని తెలిపారు. తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అవమానిస్తోంది ముఖ్యమంత్రి చంద్రబాబు అనే వైసిపి నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మెట్టు గోవిందరెడ్డి, ఎంపీపీ మజ్జిగ అంజలి, న్యామద్దల రామకృష్ణారెడ్డి, ప్యాదిండి నరసింహారెడ్డి, నాగ సముద్రం ఓబులేసు, సత్యనారాయణ రెడ్డి, బీసీ సెల్ ఆంజనేయులు, డోల రామచంద్రారెడ్డి, దొంగల చెన్నారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, మందల నరసింహులు, సానిపల్లి నరసింహులు, రామాంజనేయులు, బొగ్గు కిష్ట, వెంకట్రామిరెడ్డి, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ నారాయణరెడ్డి, మరియు మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోరంట్ల సాహితీ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో కళలు,సాహిత్యంపై అవగాహన సదస్సు





**గోరంట్ల సెప్టెంబర్ 28 మనంన్యూస్** : గోరంట్ల సాహితీ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సాహితీ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలోకళాశాల ప్రిన్సిపాల్ భక్త వత్సలం అధ్యక్షతన కళలు, సాహిత్యం,హాస్యము వల్లరి మ్యాజిక్ షో మిమిక్రీ, రంగస్థల పద్యాలు,సమాజ సేవ, నైతిక విలువలు వంటి అంశాలపైనా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ భక్తవత్సలం మాట్లాడుతూ... విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న శృజనాత్మక కలలను వెలికి తీయడానికి గోరంట్ల సాహితీ సాంస్కృతిక వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలోకోగిర జయ చంద్రా రెడ్డి చెప్పిన కాకి కథ, చలిమంట కథలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కుమారి లాస్య, కుమారి గ్రీష్మ బాయి లు కూచిపూడి, భరత నాట్యం, జానపద నృత్యాలు ప్రదరించారు. ఈ కార్ర్యక్రమంలో ముఖ్య అతిథులుగా సేద్యం సినీ నిర్మాత జిఎం సురేష్ హాస్యప్రియులు కొగిర జయచంద్ర, రంగస్థల నటులు, స్కూల్ ఉపాధ్యాయులు గోటు శంకర్,కార్య నిర్వాహకులు ఉపాధ్యాయులు జగదీశ్వర్, నరెద్దుల రాజారెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి,కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఆజాద్, బాల మోహన్, కవిత, సుహాసిని, అర్షియా, రిజ్వాన తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం అతిథులను ఘనంగా సన్మానించారు .అలాగే నృత్యాలను ప్రదర్శించిన చిన్నారులకు సినీ నిర్మాత జిఎం సురేష్ ఆర్థిక సహకారంతో జ్ఞాపికలతో సత్కరించారు.

## గోరంట్ల మండల వాసి మైనా స్వామికి పర్యాటక శాఖ ఉత్తమ ప్రచార అవార్డు



**గోరంట్ల సెప్టెంబర్ 28 మనంన్యూస్** : ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం వేడుకల్లో గోరంట్ల మండల పరిధిలోని కరావుల గ్రామానికి చెందిన చరిత్రకారుడు మైనాస్వామి తన ఆర్కిటెక్చర్ అండ్ ఆర్ట్ ఆఫ్ విజయనగర–లేపాక్షి ఆంగ్ల పుస్తకానికి ఉత్తమ ప్రచార అవార్డును విజయవాడలో అందుకున్నారు. ఈ సందర్భంగా మైనాస్వామి మాట్లాడుతూ విజయనగర సామ్రాజ్య సాంస్కృతిక వైభవానికి ప్రతీక “లేపాక్షి” పుస్తకాన్ని మొదటి ప్రచురణ తెలుగు భాషలో వచ్చింది. లేపాక్షి పుస్తకానికి పాఠకుల నుంచి మంచి ఆదరణ లభించింది. అనంతరంలేపాక్షి పుస్తకాన్ని కన్నడ ఆంగ్లంలో గత సంవత్సరం ప్రజల ముందుకు వచ్చింది. కన్నడ పుస్తకాన్ని బెంగళూరులో ఆంగ్ల పుస్తకాన్ని ఢిల్లీలో విడుదల చేయడం జరిగిందని చారిత్రకారుడు పుస్తక రచయిత మైనాస్వామి తెలిపారు. ఈ సంవత్సరం జనవరిలో భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ లేపాక్షిఆలయానికివిచ్చేసినప్పుడు మైనా స్వామిని వ్యాఖ్యాతగా ఉండి ఆలయ శిల్పకలను మరియు తైలవరణ చిత్రాలను వివ రించారు. ఈ పుస్తకాలు ప్రచురణ చేసిన సందర్భంగా పర్యాటకశాఖ ఆంగ్లంలో మంచి ప్రచారణ గాగుర్తించి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఆయనకు అవార్డును అందజేశారు.

# గోరంట్ల తహసిల్దార్ మారుతికి టీడీపీ నాయకుల ఘన సన్మానం



**గోరంట్ల సెప్టెంబర్ 28 మనంన్యూస్** : గోరంట్ల మండల నూతన తహసిల్దార్గా జి.మారుతి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు,ఈ సందర్భంగా గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మారుతికి శుభాకాంక్షలు తెలుపుతూ పూలమాలలతో సత్కరిస్తూ, శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు అధ్యక్షులు ఉత్తమరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్,తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి ఎఫీషాప్ డీలర్ అజ్మతుల్లా,నిమ్మలశ్రీధర్,రాఘవనాయుడు కమ్మవారిపల్లి వెంకటేష్,మహేంద్ర, క్రిష్టప్ప తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కాలే నాయక్‌కు ఘన సన్మానం



**ఓడి చెరువు సెప్టెంబర్ 28 మనంన్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటి ంచిన నామినేటెడ్ పోస్టులలో అమడగూరు మండలానికి చెందిన ఖాలె నాయక్‌కుఫైనాన్స్‌కార్పొరేషన్‌డైరెక్టర్‌గా పదవీ వరించడంతో అతని చిన్ననాటి స్నేహితులు మండల కేంద్రంలో శనివారం శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అతని స్నేహితులు పలువురు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో, మారు మూల గ్రామంలో జన్మించిన కాలే నాయక్ రాష్ట్రస్థాయి పదవీ చేపట్టడం గర్వించదగ్గ విషయం అన్నారు. అనంతరం కాలే నాయక్ మాట్లా డుతూ తాను టీడీపీకి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయి పదవిని వరించడానికి సహకరించిన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికి, ఎంఎల్ఏ పల్లె సిందూరరెడ్డికి ధన్యవాదములు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని దేవేగౌడకు ఘన సన్మానం

– డిఎచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఆర్ హనుమంతు



**మడకశిర, సెప్టెంబర్ 28,మనంన్యూస్:** భారత మాజీ ప్రధాని, పెద్దాయన ఎచ్.డి. దేవేగౌడను డిఎచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఆర్ హనుమంతు బెంగళూరులోని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి, పూలబొకేనందించి ఘనంగా సన్మానించారు. అదేవిదంగా ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హృషికేస్ లోగల జంబుద్వీప పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ భగవతి మహా రాజు ను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా అంబేద్కర్ సేనా కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు నరసింహమూర్తి,నాయకులు టిఆర్ అంజి, సత్య తదితరులు స్వామీజీని కలసి కర్ణాటక రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని అభ్యర్థించారు.తమ అభ్యర్థనకు స్వామిజీ సానుకూలంగా స్పందించారని హనుమంతు తెలిపారు.



# సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు గుర్రం జాషువా



### నివాళులర్పించిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం, సెప్టెంబర్ 28 మనం న్యూస్ ప్రతినిధి :** సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు మహాకవి గుర్రం జాషువాయని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గుర్రం జాషువా 129 వ జయంతి సందర్భంగా శనివారం నగరంలోని గుర్రం జాషువా విగ్రహానికి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పూలమాలు వేసి నివాళులర్పిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరం నిషేధించబడిన, వెలివేయ బడిన అంటరానివాడలో జన్మించి జీవన సమరంలో అక్షర యోధుడై కవితా ఖడ్గం చేబూని సాంప్రదాయ బ్రాహ్మణ వాద సాహితీ కోటలను బద్దలు కొట్టి సాహితీ శిఖరాలకు ఎగిసిన కవి గుర్రం జాషువా అన్నారు. కవిసామ్రాట్ గుర్రం జాషువా అనేక కవితలు రాశారని,రచనలు చేశారని వాటిలో గబ్బిలం, ఫిరదౌసి, క్రీస్తు చరిత్ర అతి ముఖ్యమైనవన్నారు. అంటరానితనం, ఆధిపత్యం, వివక్ష అసమానతలను నిరసిస్తూ, సమానత్వ స్థాపన లక్ష్యంగా సాహిత్య ఆయుధాన్ని చేపట్టి ఆయన ఎన్నో రచనలు చేశారన్నారు. జాషువా సమాజంలోని హెచ్చుతగ్గులను వెతికి, దానికి గల కారణాలను పరిశీలించి, అనేక కోణాలలో ఆలోచించి తన కవిత్వ మార్గాన్ని ఎంచుకున్నారన్నారు. సమాజ మార్పు కోసమే జాషువా విశేష సాహిత్య సంపదను సృష్టించారన్నారు. కార్యక్రమంలో జాషువా అభిమానులు, నిర్వాహకులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# సామ్రాట్ కే.బి. మధు డాక్టరేట్ ప్రదానం



**కళ్యాణ్‌దుర్గం సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** మానవ సేవయే మాధవ సేవా అని గుర్తేరిగి గత నలభై సంవత్సరాలుగా జన చైతన్య స్రవంతి వ్యవస్థాపకులుగా యం.ఆర్.పి.యస్ జిల్లా రాష్ట్ర జాతీయ నాయకులుగా మానవ హక్కులను పరిరక్షిస్తూ పెదపిల్లకు గుఱ్ఱం జాషువా జయంతి వర్ధంతి సందర్బంగా స్కూల్ బట్టలు,పుస్తకాలు పెన్నులు, ప్రదానం చేస్తూ వీధి బాలలను స్కూల్ వదిలేసిన పిల్లలను స్కూల్లాలో చేర్పిస్తూ సామాజిక సేవ చేస్తూ యస్సి వర్గీకరణలో అనేక కులాలకు సమన్యాయం జరుగలేదని మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో క్షేత్ర స్థాయిలో పనిచేస్తూ తమ హక్కులు సాధించే విధంగా పనిచేస్తూనే సమాచార హక్కు ఐక్య వేదిక ద్వారా సాధికారత గ్రామ స్వరాజ్యం కోసం సమయపాలన అధికారులలో నిజాయితీ పారదర్శకత ఉండేవిదంగా లంచగొండి తనం రూపు మాపే విదంగా చైతన్యం చేస్తూ ఆశ్రయ సంస్థ ద్వారా బ్లైండ్ అనాథ పిల్లలకు తనవంతు సేవ చేస్తూన్న సామ్రాట్ కే. బి. మధు ఏ.డబ్ల్యూ.పి.యూనివర్ సిటీ ద్వారా సోసియల్ సర్వీస్ సేవా గౌరవ డాక్టరెట్ గుర్తింపు అవార్డును ఏ.ఐ.సి.ఏ ఆర్గనైజేషన్ సంయుక్తంగా అందజేశారు.గౌరవ డాక్టరెట్ అవార్డు గ్రహీత సామ్రాట్ మధు మాట్లాడుతూ ముందుగా ఏ.డబ్ల్యూ.పి.యూనివర్ సిటీ యా జమాన్యంకు ఏ.ఐ.సి.ఏ ఆర్గనైజేషన్ వారికి ఆవాలుషన్ బోర్డు డైరెక్టర్ రిజిస్టార్ నోటరీ పబ్లిక్ అడ్వాకెట్‌కి కృతజ్ఞతలు తెలియజేసారు.

# శ్రీచైతన్యలో ఘనంగా స్పోర్ట్స్ మీట్

**అనంతపురం సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో స్పోర్ట్స్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి ఒలంపిక్ జ్యోతిని ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం శ్రీ చైతన్య విద్యా సంస్థల పతాకా విష్కరణ గావించి వందనం సమర్పిం చారు. అనంతరం ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో క్రీడలు విద్యార్థులకు చాలా ముఖ్యమని, మానసిక ఒత్తిడిని జయిం చడంతో పాటు మానసికోల్లాసాన్ని కలిగించడానికి క్రీడలు చాలా దోహదం చేస్తాయన్నారు. ఈ రోజుల్లో విద్యార్థులందరూ సెల్ ఫోన్ కు అడిక్ట్ అవుతుండడం వలన ఆటల మీద శ్రద్ధ తగ్గి మానసిక రుగ్మతలకు గురవుతున్నారని , తద్వారా రకరకాల రోగాలు రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వీటిని అధిగమించి చదువు మీద శ్రద్ధ పెంచుకోవడానికి క్రీడలు చాలా చక్కగా ఉపయోగపడతాయని, కావున విద్యార్థులందరూ క్రీడలలో పాల్గొని, తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శిస్తూ.. మానసిక రుగ్మతలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడలకు ఇంత ప్రాముఖ్యం ఉందన్నారు. శ్రీ చైతన్య మేనేజ్మెంట్ క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, పిల్లలకు చక్కటి క్రీడా కార్యక్రమాలను కూడా నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. అనంతరం వివిధ రకాల క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, పథకాలు, బహుమతులు ప్రదానం చేశారు. అనంతరంనిర్వహించినసాంస్కృతికకార్యక్రమాలు విద్యార్థులను, ఉపాధ్యాయులను,చూపరులనుఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ విశ్వనాథ్,డీన్లురిషిబాల,ముత్యాలన్న,సతీష్‌కుమార్,కోఆర్డినేటర్ రాధాకృష్ణ నాయుడు, పీఈటీలు రవిరాజ్, విజయ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీని కలిసిన డీజిహెచ్‌ఎస్ఎస్ నాయకులు



**బొమ్మనహాల్ సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీశ్‌ను జిల్లా కేంద్రంలోని ఆయన ఛాంబర్‌లో డీజిహెచ్ హెచ్ ఎస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో ఎస్సీ ఎస్టీలపై జరుగు తున్న దాడులను దౌర్జన్యాలను ప్రజల సమస్యలను పరిష్కరించాలని, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టపరిచే విధంగా పోలీస్ స్టేషన్ నందు ప్రజలకు తగిన న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పల్లెల్లో ఎస్సీ ఎస్టీ బీసీమైనార్టీలకుఎస్సీఎస్టీచట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరినట్టు వారు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్, రాష్ట్ర అధ్యక్షులు బి. సాకే రమేష్ పాల్గొన్నారు.

# ఆమడగూరు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

### స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ప్రముఖంగా నిలుస్తున్న అమడగూరు యూత్ అసోసియేషన్ సభ్యులు



**ముడుగూరు సెప్టెంబర్ 28 మనంన్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ జన్మదినాన్ని పురస్కరించుకొని అమడగూరు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు యూత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దొడ్డం అశోక్ ఆర్థిక సహకారంతో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో చెట్ల యొక్క ప్రాముఖ్యతను మరియు మొక్కలు పెంచాల్సిన ఆవశ్యకతను వివరించి, గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దాని బాధ్యతను తీసుకొని ఒక మహా వృక్షంగా పెంచాలని మరియు ఉన్న చెట్లను కాపాడు కోవాలని గ్రామ ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా సర్పంచ్ షబ్బీర్ ,జిలాన్ భాష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ బాబు , ఉపాధ్యాయ సిబ్బంది, ఎక్స్ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ,దొడ్డం మూర్తిపాల్గొన్నారు. ఈకార్యక్రమంవిజయవంతంఅవ్వడానికి కృషి చేసినటువంటి యూత్ అసోసియేషన్ గౌరవ సలహాదారు ఫీల్డ్ అసిస్టెంట్ టైలర్ రామాంజి , సభ్యులు శివసులేమాన్, సింహా, నాగార్జున, రేవన్, శివ, కాలేశా, సూరన్న,వంశి,పల్సర్ పవన్ రాజాలను గ్రామ ప్రజలు అభినందించారు.

# మంచి పేరు తేవాలి

**బుక్కరాయసముద్రం సెప్టెంబర్28,మనంన్యూస్ :** సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి ఆదేశాల మేరకు , తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల హనుమంత్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దండువారిపల్లి ఆదినారాయణ, కొర్రపాడు ఆది, నీలా రెడ్డి పల్లి గంగాధర్, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం మండల తహసీల్దార్ ఆఫీస్ నందు కొత్తగా ఎన్నికైనటువంటి 35 రేషన్ షాప్ డీలర్లకి శనివారం నియామక పత్రాన్ని ఎమ్మార్వోతో కలిసి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజలతో సఖ్యతగా ఉంటూ ప్రభుత్వం పేదలకు అందించే అన్ని సరుకులు ప్రతి నెల అందిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని రేషన్ డీలర్లకు తహసిల్దార్ విజ్ఞప్తి చేశారు.



# హైకోర్టు జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన కళ్యాణదుర్గం న్యాయవాదులు



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 28 (మనంన్యూస్):** అనంతపురం నగరంలో నేడుహైకోర్టుజడ్జ్ అడ్మినిస్ట్రేటివ్ జడ్జ అనంతపురం జస్టిస్ శ్రీ కే శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు కళ్యాణదుర్గం న్యాయవాదులుఈ సందర్భంగా న్యాయవాదులు కళ్యాణదుర్గం అదనపు కోర్టు మంజురు పెండింగ్ కేసులు పరిష్కారంచూపాలనిజడ్జిని కోరారు కార్యక్రమంలో న్యాయవాదులు దేవేంద్ర ముత్యాలప్ప అలెగ్జాండర్ సుదర్శన్ దిలీప్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌విఐటిలో ఫ్రెషర్స్ డే

**రాప్తాడు, సెప్టెంబర్ 28, మనంన్యూస్ :** రాప్తాడు మండలం హంపాపురం సమీపాన నిర్మించిన శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సాయంత్రం ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ విబి ఆర్ శర్మ, కళాశాల ఎండి వెన్నపూస రవీంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆటలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం వెన్నపూస రమాకాంత్ రెడ్డి ,ప్రిన్సిపల్ విష్ణువర్ధన్, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

